

స్కూల్ బస్సులపై కేసులు నమోదు

ప్రజాశక్తి - కొవ్వూరు

పాఠశాలలు, కళాశాల బస్సులను బుధవారం కొవ్వూరులో ఎంవిఐ కెవి.శివ ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 8 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అపరాధ రుసుంగా రూ.84,300 వసూలు చేశామన్నారు. ప్రధానంగా లైసెన్సులు లేకపోవడం, అగ్నిమాపక యంత్రాలు, ఫైర్ అలారం లేకపోవడం వంటి లోపాలను గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ ఎంవిఐ వి.లక్ష్మీప్రవీణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బస్సులను తనిఖీ చేస్తున్న ఎంవిఐ

ధాన్యం బకాయిలపై వాడి వేడి చర్చ

జడ్‌పి సమావేశంలో వైసిపి సభ్యుల వాకౌట్

ప్రజాశక్తి-కాకినాడ

రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి సొమ్ములు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ప్రజాప్రతినిధులు బుధవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రజా ప్రతినిధులు సమావేశం నుంచి కొద్దిసేపు వాకౌట్ చేశారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థల ఆధునికీరణకు, డ్రెయినేజీ బోర్డు పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుతాన్ని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం కాకినాడలోని జెడ్‌పి సమావేశ మందిరంలో జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, నాలుగు జిల్లాల నుండి జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో తొలుత రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపారు. అనంతరం తొలి అజెండాగా వ్యవసాయ శాఖ సమీక్ష చేపట్టగా రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండున్నర నెలలుగా చెల్లింపులు పెండింగ్ ఉన్నాయని, రైతులు ఖరీఫ్ సాగుకు పెట్టుబడి లేక అల్లాడుతున్నారని ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పట్టని రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ వైసిపి ప్రజాప్రతినిధులు అందరూ కొద్ది సేపు సభ నుండి వాక్ అవుట్ చేశారు. వారు తిరిగి వచ్చిన అనంతరం మూడూ జిల్లాల సివిల్ సప్లయిస్ అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి కాకినాడ జిల్లాలో రూ.80 కోట్లు, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రూ.189 కోట్లు, తూర్పు గోదావరి రూ.130 కోట్ల చెల్లింపుల పెండింగ్ వివరాలను సత్వర చెల్లింపునకు చేపట్టిన చర్యలను సభ్యులకు వివరించారు.

పిడిఎస్ బియ్యాన్ని చేరువలో ప్రయివేట్ గొడౌన్‌లో నిల్వచేయడం వల్ల ప్రజాధనం వథా అవుతోందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సభ దష్టికి తెచ్చారు. గోదావరి మూడు డెల్టాల పరిధిలో 10.13 లక్షల ఎకరాలకు జూన్-1 నుండి నీరు విడుదల చేశామనిఇరిగేషన్ అధికారులు తెలిపారు. మెట్టలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రాజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్టల కింద ఆయకట్టుకు ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీశారు. వీటిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి వివరణ ఇస్తూ జూన్-1 నాటికి పురుషోత్తపట్నం వద్ద కనీస నీటి మట్టం స్థాయి 14 అడుగులకు దిగువకు ఉన్నందున ఎత్తిపోతల ద్వారా మెట్ట ప్రాంతానికి నీటి విడుదల సాధ్య పడలేదని, ప్రస్తుతం 14.5 స్థాయికి జలాలు ఉన్నందున పుష్కర ద్వారా రేపటి నుండి నీటి సరఫరా చేస్తామనిమిగిలిన మెట్ట ప్రోజెక్టుల నుండి జూలై 15 నుండి నీరు విడుదల చేస్తారన్నారు. కూనవరం డ్రైన్‌లో చల్లపల్లి-చింతలపూడి లాకుల వరకూ ఉప్పునీరు వెనుకకు తన్నుకు రావడం వల్ల వందలాది ఎకరాల్లో సేద్యం దెబ్బతింటోందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆ జిల్లా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఒకే ఆధార్ నంబరుతో మూడు కరెంటు మీటర్లు ఉండటం వల్ల కొంత మందికి తల్లికి వందనం మంజూరు కావటం లేదని, పంచాయితీలకు 2023 నుండి స్టాంపు డ్యూటీ జమకాక జనరల్ ఫండ్ ఉండటం లేదని, రైతులకు ధాన్యం సొమ్ము సత్వరం చెల్లించాలని, గ్రామాల్లో పారిశుద్య పరిరక్షణతో సీజనల్ వ్యాధులను నివారించాలని, మండలాల్లో చేసిన వివిధ పనులుకు చెల్లింపులు జరపాలని జెడ్‌పిటిసి సభ్యులు కోరారు. రౌతులపూడి మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు 2 వారాలు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంత జడ్పీటీసిలు తెలియజేసిన సమస్యలపై అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలని ఎంఎల్‌సి అనంత ఉదయబాస్కర్ కోరారు. పరిశ్రమల కాలుష్యాలతో తుల్యభాగ నీరు విషతుల్యమౌతోందని అనపర్తి ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంఎల్‌షి సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ, డ్రైనేజీ బోర్డు అవసరమని పలువురు ప్రస్తావించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరదామని జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జెడ్‌పి ఇఇఒ వివివిఎస్ లక్ష్మణరావు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్మన్ వేణుగోపాలరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బోస్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ తదితరులు

స్మార్ట్ మీటర్లను అనుమతించకండి : సిపిఎం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర వ్యాప్తంగా నివాసగృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియ ప్రారంభమైందని, ఈ చర్య ఎంతో ప్రమాదకరమైందని, భవిష్యత్తులో ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపే కుట్ర దాగి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ తెలిపారు. ఇంటికి వచ్చి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న వారు ఆదానీ కంపెనీకి చెందినవారు, కాని వారు కరెంట్ డిపార్ట్మెంట్ వారిగా పరిచయం చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ ఖర్చు ప్రజలే భరించాలని, సింగిల్ ఫేజ్ మీటర్ రూ.8,927, త్రిఫేజ్ రూ.17,286 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ మొత్తాన్ని విద్యుత్ బిల్లులో నెలవారీగా వసూలు చేస్తారని తెలిపారు. పీక్ టైం ఛార్జీలు పేరుతో ఉదయం 6 గంటల నుంచి 10గంటలు, సాయంత్రం 6గంటల నుంచి 10 గంటల మధ్య అధిక ఛార్జీలు వసూలు చేస్తారన్నారు. ప్రీ పెయిడ్ విధానం మొబైల్ ఫోన్ మాదిరిగా ముందే చెలించాలని, డబ్బులు లేనిపక్షంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని తెలిపారు. ఈ మీటర్లు బిగించడం విద్యుత్ రంగాన్ని ఆదానీ వంటి ప్రైవేట్ కంపెనీలకు అప్పగించాలనే కుట్రలో భాగంగా జరుగుతుందని తెలిపారు. ఈ ప్రమాదానికి గురి కాకుండా ఉండాలంటే ఈ మీటర్లను అనుమతించకూడదాని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదని, జగన్, చంద్రబాబు ప్రభుత్వాలు ఈ విషయంలో ఆదానీకి అనుకూలంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల ముందు వ్యతిరేకంగా మాట్లాడిన లోకేష్ ఇప్పుడు అదే స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని ఎందుకు అడ్డుకోవట్లేదని విమర్శించారు. ఇది కేవలం విద్యుత్ సమస్య కాదని ఇది విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడానికి చేస్తున్న ప్రయత్నం అని వివరించారు. ఇంటింటికీ వెళ్లి స్మార్ట్ మీటర్లకు అనుమతించవద్దని క్యాంపెయిన్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు ముద్రించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు కెఎస్‌వి.రామచంద్రరావు, ఎస్ఎస్.మూర్తి, బివిఎన్.పూర్ణిమరాజు తదితరులు పాల్గొన్నారు.

మెప్మాలో డిజిటల్ విధానానికి శ్రీకారం

ప్రజాశక్తి - నిడదవోలు

మెప్మాలో డిజిటల్ విధానానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పురపాలక సంఘంలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్‌పర్సన్‌లకు మంత్రి కందుల దుర్గేష్ ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిసోర్స్ పర్సన్స్‌కు పనిభారం, సమయాభావం తగ్గించాలనే సంకల్పంతో ట్యాబులు అందజేస్తున్నట్లు తెలిపారు. పౌరులు తమకు కావాల్సిన మున్సిపల్, ఇతరత్రా సేవలను అడిగితే త్వరితగతిన అందిం చేందుకు వాట్సాప్ గవర్నెన్స్‌ను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. తద్వారా ప్రజల చేతిలోనే ప్రభుత్వం ఉంటుందన్నారు. ఇప్పటికే ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్ నమోదు, అవగాహన కల్పించే లక్ష్యంతో శిక్షణ అందించామని తెలిపారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని రిసోర్స్‌పర్సన్‌లకు సూచించారు. మెప్మా, డ్వాక్రాలు సిఎం చంద్రబాబు నాయుడు మానస పుత్రికలని అన్నారు. మహిళల సంక్షేమానికి, సాధికారతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఈ డిజిటల్ విధానంతో మెప్మాలో సేవలు మరింత పారదర్శకంగా అందుతాయని అన్నారు.

రైతులకు వివరిస్తున్న ఎఒ రాజారావు

పంటలకు బీమా అవసరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఖరీఫ్‌లో సాగు చేస్తున్న పంటలకు రైతులు విధిగా బీమా చేయించుకోవడం అవసరమని మండల వ్యవసాయ అధికారి బి.రాజారావు తెలిపారు. బుధవారం మండలంలోని కాల్దరి, సత్యవాడ గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ విధిగా పంటల బీమా చేయించుకోవాలన్నారు. రైతులకు భూసార పరీక్షల ఆవశ్యకతను, భూసారాన్ని పెంపొందించడానికి పచ్చి రొట్ట పైరు పెంపకం, ఉపయోగాలు, ఎరువులు, పురుగు మందు లు, విత్తనాలు కొనుగోలు, వాడే సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వరి, మినుము, అరటి వంటి పంటలను సాగు చేసే రైతులు పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. వరికి ఆగస్టు 15 లోపు, అరటికి జూలై 15, మినుముకు జూలై 31వ తేదీ లోపు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో పంట రుణం తీసుకున్నట్లయితే సంబంధిత బ్యాంకులో ప్రీమియంను చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కాశి, ఉమ, గ్రామ వ్యవసాయ సహాయకులు రాజ్‌కుమార్, వంశీ పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - తాళ్లపూడి, దేవరపల్లి

ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనే జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం తాళ్లపూడిలోని సొలస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను బడా కంపెనీ యజమానులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా చట్టాలను ప్రస్తుత ప్రభుత్వాలు మారుస్తున్నాయని విమర్శించారు. మన హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐకమత్యంతో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ హమాలి కార్మికుల అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వరరావు, కార్మికులు ఆర్.విష్ణు, వరప్రసాద్, ఎం.శేషగిరి, బి.మంగర, ఆర్.రాజు, ఎ.శ్రీనివాస్, జి.పోసిబాబు, సి.ధర్మయ్య, ఎం.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.అలాగే దేవరపల్లి మండలం త్యాజంపూడి, ఎర్నగూడెం, యాదవోలు గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎస్.భగత్ పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును తక్షణమే పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గేలం సత్యనారాయణ, అయినపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలను అమలు చేయటం లేదన్నారు. నిర్మాణ కార్మికులకు ఆటంకంగా ఉన్న జిఒ నెంబర్ 1214ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో భాను నిర్మాణ కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు అనిశెట్టి సత్యనారాయణ, గన్ని ఏసుబాబు, పుట్ట మూర్తి, కె.రాజు, ఎం.నాగేషు, పరపతి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

తాళ్లపూడిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

నేడు ప్రయివేటు పాఠశాలల బంద్

ప్రజాశక్తి - తాళ్లపూడి

పాఠశాల విద్యాశాఖలో ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా గురువారం మండలంలో ప్రయివేటు పాఠశాలల బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ప్రయివేటు పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. బుధవారం బంద్ నోటీసును ఎంఇఒలు బాలామణి, నెహ్రూజీలకు అందజేశారు. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేందుకు ఈ బంద్‌ను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

ఎంఇఒకు బంద్ నోటీసు ఇస్తున్న ప్రతినిధులు

ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి - గోకవరం

మండలంలో వివిధ పత్రికలు, ఛానల్స్‌లో పని చేస్తున్న పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని ది.గోకవరం ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు కోరారు. బుధవారం తహశీల్దార్ రామకృష్ణను ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతు పండు మాట్లాడుతూ మండలంలో సుమారు 45 మంది పాత్రికేయులు ఉన్నారని తెలిపారు. వీరిలో అక్రిడేషన్ ఉన్న 20 మందికి గతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఇందులో 15 మందికి ఇంద్రమ్మ కాలనీలో ఇచ్చిన స్థలాలు ఇంటి నిర్మాణానికి అనువుగా లేకపోవడంతో వారికిచ్చిన పట్టాలను తిరిగి రెవెన్యూ అధికారులకు అందజేయడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం ఆ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. అలాగే మొత్తం పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పి.దుర్గాబాబు, ఎ.సింహాచలం, బి.బాబురావు, కె.శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను సత్కరిస్తున్న పాత్రికేయులు

ఎత్తిపోతల పథకాలకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని పురుషోత్తపట్నం వద్ద ఉన్న తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం, కాటవరం ఎత్తిపోతల పథకాల నుంచి సాగునీటిని విడుదల చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, కూటమి పార్టీల నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, బత్తుల వెంకటలక్ష్మి పంపులను ఆన్ చేసి లాంఛనంగా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు రైతులను వారు మాట్లాడుతూ విడుదలైన సాగునీటిని రైతులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజానగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని పండగ చేయడమే తన లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, వాటి నిర్వాహణ, మరమ్మతులు, అవసరమైన నిధులు, పెండింగ్ బిల్లులు వంటి అనేక అంశాలపై సమగ్రమైన నివేదికను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్దే లక్ష్యంతో పాలన సాగిస్తుందన్నారు. ముఖ్యంగా రైతులకు లాభదాయకమైన రీతిలో కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఇరిగేషన్ రంగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, తొర్రిగడ్డ నీటి సంఘం చైర్మన్ వేగి శ్రీనివాస్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరి జలాలకు పూలు జల్లుతున్న ఎంఎల్‌ఎ బత్తుల

ఆకతాయిల ఆగడాలతో భయాందోళన

ప్రజాశక్తి - చాగల్లు

ఆకతాయిల ఆగడాలతో విద్యార్థులు, మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారులపై ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారు. ప్రతీ రోజు సాయంత్రం వేళ జడ్‌పి హైస్కూల్ వదిలినప్పుడు ద్విచక్ర వాహనాలతో కొందరు ఆకతాయిలు హల్‌చల్ చేస్తున్నారు. విద్యార్థులు రహదారిపై వెళ్లే క్రమంలో వారిపైకి ద్విచక్రవాహనాలతో దూసుకొస్తున్నారు. ఈ తతంగం నిత్యం జరుగుతూనే ఉందని స్థానికులు చెబుతున్నారు. ఆకతాయిల ఆగడాలకు స్వస్తి పలికేలా ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం సమయాల్లో జడ్‌పి హైస్కూల్, శాఖా గ్రంథాలయం ప్రాంతాల్లో పోలీస్ బీట్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కార్టూ'నిజం'



కానూరులో మంత్రి కందుల పర్యటన

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని కానూరు గ్రామంలో పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నిడదవోలు-నరసాపురం ప్రధాన రహదారిపై జరుగుతున్న కల్వర్టు పనులను స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కల్వర్టు పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రయాణీకులు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రజల విజ్ఞప్తి మేరకు కొండాలమ్మ దేవాలయం సమీపంలోని నడిపల్లి నుంచి నడిపల్లికోట వెళ్లే రోడ్డు అధ్వాన్న దశకు చేరడంతో తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు శరవేగంగా పూర్తి చేస్తామని, మరికొన్ని రోజులు ప్రయాణికులు సహకరించాలని మంత్రి దుర్గేష్ కోరారు. రహదారుల పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అంతర్గత రహదారులతో పాటు ప్రధాన రహదారులను అభివృద్ధి చేసి చూపించామన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా ఉండాలని మంత్రి దుర్గేష్ ప్రజలను కోరారు.

రహదారిని పరిశీలిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

విద్యార్థులను అభినందిస్తున్న డిఇఒ వాసుదేవరావు

సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థి ఆసక్తిని, ప్రతిభను గుర్తించి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేయాని డిఇఒ కంది వాసుదేవరావు సూచించారు. రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన టౌన్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు డిఇఒను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎ.సూరిబాబు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని లిఖిత, పదవ తరగతి విద్యార్థి ఫిరోజ్ ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా డిఇఒ విజేతలను అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని, చదువులోనూ టాప్ ర్యాంక్‌లో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్, జిల్లా పరీక్షల నిర్వహణ సంస్థ సెక్రటరీ దేవా అనిత, ఉపాధ్యాయులు వి.మహేశ్వరరావు పాల్గొన్నారు.

'తొలి అడుగు' విజయవంతానికి కృషి

ప్రజాశక్తి - చాగల్లు

కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తియిన సందర్భంగా సిఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపులో భాగంగా చేపట్టే తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నెలటూరు కల్యాణ మండపంలో మండల టిడిపి నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం మొదలు పెట్టాలని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు త్వరలో కూటమి చేపట్టబోయే కార్యక్రమాలు డోర్ టు డోర్ సందర్శించి ప్రభుత్వం చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం ఇంటింటా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, నాయకులు గారపాటి శ్రీనివాస్, కరుటూరి సతీష్, ఆళ్ళ హరిబాబు, తాళ్లూరు హరిశ్చంద్రప్రసాద్, వై.రకారావు పాల్గొన్నారు.



వృద్ధిరాలితో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ముప్పిడి

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నాలుగేళ్ల జైలు

ప్రజాశక్తి - పిఠాపురం

బంగారు నగల చోరీకి పాల్పడిన వ్యక్తికి నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తూ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.విజయరామేశ్వరి బుధవారం తీర్పు ఇచ్చారు. పిఠాపురం సిఐ జి.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో కనకదుర్గ అమ్మవారి గుడిలో గత సంవత్సరం నగల చోరీ ఘటనపై కేసు దర్యాప్తు చేపట్టారు. కిర్లంపూడి మండలం భూపాలపట్నంకు చెందిన తబిరిశెట్టి శ్రీనును నిందితునిగా గుర్తించి అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష విధించినట్టు తెలిపారు.

డ్రెయిన్‌లో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - కాజులూరు

ప్రమాదవశాత్తూ టేకి డ్రెయిన్‌లో పడి ఒక యువకుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కోలంకకు చెందిన దాకమూరి నాగరాజు (22) హైదరాబాద్‌లో పని చేస్తున్నాడు. ఇటీవల గ్రామంలో అమ్మవారి జాతరకు వచ్చాడు. సోమవారం రాత్రి కోలంక నుండి ద్రాక్షారామం వెళుతుండగా ఉప్పుమిల్లి శివారు వద్ద బైకు డ్రైన్‌లోకి జారిపోవడంతో గల్లంతయ్యాడు. తాళ్లరేవులో బుధవారం నాగరాజు మృతదేహం లభ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగరాజుకి వివాహం కాలేదు తల్లిదండ్రులు ఉన్నారు. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

గుర్తుతెలియని వాహనం ఢీకొని చెప్పుల షాపు యజమాని మతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గూడపాటి నాగ సత్య చంద్రశేఖర్ (44) స్థానిక మెయిన్ రోడ్‌లో చెప్పులు షాపు నిర్వహిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున ఇంటి నుండి బయటకు వచ్చిన చంద్రశేఖర్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య దివ్య, 12 ఏళ్ల కుమారుడ్ను, పదేళ్ల కుమార్తె ఉన్నారు. ఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారి ఎన్.నారాయణ అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి నిడదవోలు టౌన్ 3 విద్యుత్ ఫీడర్ మరమ్మతులు, ట్రీ కటింగ్ నిమిత్తం బాలాజీనగర్, విద్యానగర్, శశిస్కూల్ రోడ్, టక్కరిబాబు పేట, సంజీవయ్య నగర్, ఎస్‌టి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఎల్ఎ

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. గిరియంపేట, దరియాలతిప్ప, ఫరంపేట, ఎంజిజి బాయ్స్ హైస్కూల్, రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ తదితర పాఠశాలలో పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకర్ పాల్గొన్నారు.

బాల్య వివాహాల అనర్థాలపై సదస్సు

ప్రజాశక్తి - యానాం

బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు అలాగే చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ అవసరం గురించి స్థానిక రాజీవ్ గాంధీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. స్త్రీ శిశు అభివృద్ధి శాఖ అధికారి సూరంపూడి రాజేంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్ ఎస్.రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రీజెన్సీ టాపర్స్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - యానాం

రీజెన్సీ సంస్థల అధినేత డాక్టర్ జిఎన్.నాయుడు బుధవారం స్థానిక మెట్టకూరులోని రీజెన్సీ పబ్లిక్ స్కూల్, కాలేజీని బుధవారం సందర్శించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన సత్కరించారు. అనంతరం హెచ్‌ఎం టివిఎస్ఎస్ వి ప్రసాద్ రావు, ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్, అధ్యాపకులను ఆయన అభినందించారు.

తూమాటి దొణప్పకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

తెలుగు విశ్వవిద్యాలయం తొలి విసి తూమాటి దొణప్ప శతజయంతి సందర్భంగా 'విశిష్ట శతజయంతి సభ ప్రముఖకవి దాట్ల దేవదానం రాజు అధ్యక్షతన యానాం రీజెన్సీ అతిథి గృహంలో బుధవారం నిర్వహించారు. దేవదానం మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయం తొలి విసిగా తూమాటి దొణప్ప విశ్వవిద్యాలయ పురోగతికి బాటలు వేశారన్నారు. డాక్టర్ ఎన్.సుధాకర్ నాయుడు రచించిన విశిష్ట తెలుగు దిగ్దర్శనం అనే పుస్తకాన్ని రీజెన్సీ సంస్థల అధినేత డాక్టర్ జిఎన్.నాయుడు సభలో ఆవిష్కరించారు. యానాం చాంబర్స్ గౌరవ కార్యదర్శి ఈఅప్రోలు విష్ణువర్ధనరావు, పరిసర ప్రాంత పరిశ్రమ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎపి పేపర్ మిల్‌లో హైడ్రోజన్ పెరాక్సైడ్ లీక్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరంలోని ఆంధ్రా పేపర్ మిల్‌లో బుధవారం ఉదయం 09:19 గంటలకు హైడ్రోజన్ ఫెరాక్సైడ్‌ను తీసుకొచ్చిన వాహనం నుంచి రసాయనం లీక్ అయింది. సమాచారం అందికున్న ఆర్‌డిఒ ఆర్ కృష్ణనాయక్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.కృష్ణమూర్తి సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు అగ్నిమాపక కేంద్రాల నుంచి 3 వాహనాలు, పేపర్‌మిల్లుకు చెందిన అగ్నిమాపక వాహనం సంఘటనా స్థలానికి చేరుకొని రసాయనాన్ని డైల్యూట్ చేశాయి. సదరు వాహనంలో

మొత్తం 26 టన్నుల హైడ్రోజన్ ఫెరాక్సైడ్ ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి అస్వస్థత లేదా హానీ కలగలేదని, పరిసరాల లోని ప్రాంతాల్లో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని ఆర్‌డిఒ కృష్ణనాయక్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.కృష్ణమూర్తి తెలిపారు. సమీప ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ప్రాంతీయ అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్‌కింగ్, జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి, జిల్లా పరిశ్రమల అధికారి వాణిధర్‌రామన్ పర్యవేక్షణలో జరిగింది.

స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌కు సిఎం అభినందన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నీట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన తిరుమల విద్యార్థి డి.కార్తీక్‌రామ్ కిరీటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబును విద్యార్థులతో కలిసి తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు మర్యాదపూర్వకంగా కలిశారు. జెఇఇ అడ్వాన్స్-2025లో ఇడబ్ల్యూఎస్ కేటగిరిలో ఆలిండియా 8వ ర్యాంకు సాధించిన కె.యశ్వంత్‌సాత్విక్, ఎస్‌సి కేటగిరిలో ఆలిండియా 2వ ర్యాంకు సాధించిన కె.ప్రణీతను ముఖ్యమంత్రి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ ఘనతను



విద్యార్థినిని అభినందిస్తున్న సిఎం చంద్రబాబు

సాధించిన తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావును ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ జి.సతీష్‌బాబు పాల్గొన్నారు.

చిత్తడిగా ఉనకరమల్లి రహదారి

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

మండలంలోని కాటకోటేశ్వరం నుంచి ఉనకరమిల్లి వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో చిత్తడిగా మారుతోంది. రహదారి పెద్ద పెద్ద గుంతలతో ఉండటంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో గోతుల్లో నీరు చేరిపోతుంది. దీంతో గుంతలు తప్పించడానికి వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. కొందరు వాహనదారులైతే ఆ గోతుల్లో ప్రమాదవశాత్తు పడి గాయాలపాలౌతున్నారు.

గోతులతో కన్పిస్తున్న రహదారి

ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన రోడ్డు నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

ఎంఇఒకు బంద్ నోటీసు

ప్రజాశక్తి - నల్లజర్ల

బెదిరింపులకు నిరసనగా గురువారం ప్రయివేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలను బంద్ చేస్తున్నట్లు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఎంఇఒకు బంద్ నోటీసును అందజేశాయి. బుధవారం సంఘమిత్ర విద్యాలయ కరెస్పాండెంట్ అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తనిఖీలు, షోకాజ్ నోటీసులు, గుర్తింపు రద్దు బెదిరింపులు వంటి చర్యలకు వ్యతిరేకంగా బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల ప్రతినిధులు ఎంఎస్.చల్లారావు, వై.రామారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలవరం కుడి కాలువకు నీరు విడుదల

ప్రజాశక్తి - దేవరపల్లి

గోదావరి నుంచి పోలవరం ప్రధాన కుడి కాలువ, తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువకు గురువారం ఉదయం నీటిని విడుదల చేయనున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు కావున రైతులు, పశువులు గురువారం ఉదయం నుంచి ఆయా కాలువల్లో దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం

ప్రజాశక్తి - కడియం, నల్లజర్ల, కొవ్వూరు

టిడిపి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం కడియంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ఆరోగ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్ మాట్లాడుతూ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి సారథ్యంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, మార్గాని సత్యనారాయణ, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే నల్లజర్ల మండలంలోని పోతవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడిచిన ఏడాది కాలంలో సూపర్ సిక్స్ పథకాలు అమలును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి ఛైర్మన్ గంటా పద్మ, టిడిపి మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, మాజీ సర్పంచులు పసుమర్తి రతీష్, ఎలమాటి శ్రీనివాసరావు, గోపాలపురం ఎఎంసి ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొవ్వూరు మండలంలోని ఆరికిరేవుల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్ పథకం అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడంతోపాటు, ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం అందించామన్నారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ సొమ్ములు రైతుల ఖాతాలో జమ చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షుడు వట్టికూటి వెంకటేశ్వరరావు, నాయకులు చావా శ్రీనివాసరావు, యనమదల శివరామకృష్ణ, గుత్తా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్లలో పాల్గొన్న ఎంఎల్ఎ మద్దిపాటి

కడియంలో పాల్గొన్న టిడిపి నాయకులు

కొవ్వూరులో పాల్గొన్న ఎంఎల్ఎ ముప్పిడి

CHANGE OF NAME

My previous Name is PUVVADA KESAVA SATEESH, S/o. PUVVADA VEERABHADRA RAO, Peda Bhimpalli, Devipatnam Mandal, E.G.Dist.,
My Changed Name is **MUHAMMAD ABDUS SAMI,** S/o. PUVVADA VEERABHADRA RAO, Peda Bhimpalli, E.G.Dist., since today onwards. Iam being called as **"MUHAMMAD ABDUS SAMI".**

MUHAMMAD ABDUS SAMI
Cell: 94941 55313

25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలి

ప్రజాశక్తి - నిడదవోలు

ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జువ్వల రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం అమలుపై మంత్రులు, ఎంఎల్ఎలు, అధికారుల ప్రకటన ఆధారంగా ఆయా ప్రయివేటు విద్యాసంస్థలో ఉచిత సీట్లు కేటాయించడం లేదన్నారు. ఉచిత సీట్లు కేటాయింపులు చేసిన ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం రూ.10 వేలు చెల్లించాల్సివుందని, కానీ ఆ డబ్బులు ఇవ్వకపోవడంతో ఉచిత సీట్లు కేటాయింపులు చేయడం లేదని ఆయా యాజమాన్యాలు చెబుతున్నాయని అన్నారు. సిబిఎస్ఇ సిలబస్ అమలు చేసే విద్యా సంస్థలు న్యాయస్థానాలను ఆశ్రయించామని, కోర్టు ఆదేశాల వచ్చే వరకు ఉచిత సీట్లు కేటాయింపులు అమలు చేయమని స్పష్టంగా చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వం, ప్రయివేటు విద్యా సంస్థలు పేద విద్యార్థులను జీవితాలతో ఆడుకోవడం తగదన్నారు. ఒక వైపు ప్రభుత్వ విధానాలు వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయ్యేలా కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులు, పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాం అంతా ప్రయివేటు విద్యా సంస్థలోనే విక్రయాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పట్టాలు ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - గోకవరం

గోకవరం గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాల రోడ్డు పక్కన నివాసం ఉంటున్న సుమారు 120 మంది కుటుంబాలుకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కలెక్టర్ పి.ప్రశాంతిను ఎంపిపి సుంకర శ్రీవల్లి కోరారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జడ్‌పి సమావేశంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గత 70 ఏళ్లుగా జిల్లా పరిషత్కు చెందిన స్థలంలో 120కి పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయని అన్నారు. వారికి అప్పటి నుంచి ఇప్పటివరకు ఇళ్ల పట్టాల ఇవ్వలేదని తెలిపారు. 2001 నుంచి వారికి పట్టాలు ఇవ్వాలని పోరాడుతూనే ఉన్నామని గుర్తు చేశారు. 120 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని, కనీసం పంచాయతీకి పన్ను చెల్లించేలా పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించి, పక్కా

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీవల్లి

ఇల్లు నిర్మించుకునేందుకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. రెండు వారాల్లోగా ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఎంపిపి తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వైసిపి రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం జాయింట్ సెక్రటరీ సుంకర వీరబాబు ఉన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

బదిలీ అయిన ఉపాధ్యాయులను పాఠశాలలో బుధవారం ఘనంగా సత్కరించారు. పాతఇంజరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న జడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం భాస్కర లక్ష్మి ఆధ్వర్యంలో విద్యాకమిటీ ఛైర్మన్ ఆర్.రాధాకృష్ణ, ఉపాధ్యాయుల సమక్షంలో ఇటీవల బదిలీ అయిన హెచ్‌ఎం కె.వెంకటాచార్య, ఉపాధ్యాయులు సి.హెచ్.వెంకటేశ్వరరావు, కెపిఆర్.నాయుడు, ఎం.శ్రీనివాసరావులకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, పలువురు బదిలీ అయిన వారిని సత్కరించారు. వీరు చేసిన సేవలు పలువురు కొనియాడారు .ఈ కార్యక్రమంలో పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ పేరాబత్తుల వెంకట రమణ, పలివెల కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుట్టిన తేదీ ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను **కంఠమని శేషారత్నం,** తండ్రి: రామారావు (లేట్). తల్లి: అప్పాయమ్మ (లేట్), ఇంటి నెంబరు. 2-456. తూర్పు చోడవరం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దంపతులకు. 18-06-1966వ సంవత్సరంలో నాల్గవ సంతానముగా జన్మించి ఉన్నాను. ఈ తేదీ నా యొక్క స్కూలు స్టడీ సర్టిఫికెట్ అనుసరించి ధ్రువీకరించబడినది. ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న నేటి నుండి ఏడు రోజుల లోపుగా కొవ్వూరు ఆర్డీవో, నల్లజర్ల తాసిల్దార్, తూర్పు చోడవరం గ్రామపంచాయతీకి గాని తెలియజేయగలరు.

కంఠమణి వెంకటరత్నం చౌదరి
తండ్రి: కంటమణి రామారావు (లేట్)
డోర్ నెంబర్: 2- 456, తూర్పు చోడవరం.
నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్, పిన్ కోడ్: 534111.
ఫోన్ నెంబర్: 94410 35405

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
D.O.P. No. 77/2024

Between:
మేడా వెంకటేష్ -పిటీషనర్
మరియు
శ్రీమతి మేడా భూలక్ష్మి -రెస్పాండెంటు

To:
శ్రీమతి మేడా భూలక్ష్మి, భర్త: వెంకటేష్, తండ్రి: లేటు మానపాటి అన్నపూర్ణయ్య, నివాసం: బిసి కాలనీ, శ్రీకృష్ణపట్నం గ్రామం, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు విడాకులు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగ నిలువరించు చున్నారు. కావున, మీరు **ది. 02-09-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దొండపాటి రంగారావు
స్థలం: కొవ్వూరు **డి.డి.వి.కృష్ణారావు**
తేది: 02-07-2025 అడ్వకేట్స్, కొవ్వూరు

జిల్లాలో 18.1 మిల్లీమీటర్ల వర్షపాతం

ప్రజాశక్తి - కొవ్వూరు

రుతుపవనాల ప్రభావంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షం విస్తారంగా కురిసింది. జిల్లాలో గడిచిన 24 గంటల్లో సరాసరి 18.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. గరిష్టంగా గోపాలపురంలో 37.6 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. తాళ్ల పూడిలో 30.4, రాజమహేం ద్రవరం అర్బన్‌లో 27.8, సీతానగరంలో 26.6, గోకవరంలో 22.4, నల్లజర్లలో 20.6, రాజమ హేంద్రవరం రూరల్‌లో 20 4, దేవరపల్లిలో 18.4, చాగల్లులో 18.2, రాజానగరంలో 16.6, కడియంలో 15.4, రంగంపేటలో 15.2, కొవ్వూరు, బిక్కవోలు మండలాల్లో 12.2 మిల్లి మీటర్స్ చొప్పున, నిడదవోలులో 11.2, అనపర్తిలో 154, ఉండ్రాజవరంలో 8.2, పెరవలిలో 5.6 మిల్లీమీటర్లు చొప్పున వర్షం కురిసింది. బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా చినుకులు పడుతూనే ఉన్నాయి.

In the Court of the Hon'ble IVth Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 313/2025

Between:
State Bank of India, Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada, Represented by its Manager ***...Plaintiff***
AND
Mohan Kumar Guthula ***...Defendant***

Defendant:
Mohan Kumar Guthula, S/o. Nageswara Rao, Business, D.No. 7-195, Turangi, Kakinada Rural Mandal, Kakinada, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టర్ పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 29-07-2025వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 168/2024 in O.S. No. 112/2018

Between:
The Divisional Manager, Divisional Office, LIC of India, Morampudi Junction, Rajamahendravaram ***...Petitinoer***
AND
Gundu Suryaratnam and Others ***...Respondnets***

R-7: Pabolu Nookaraju Satyanarayana Murthy, S/o. PUnnayya, Hindu, aged 70 years, D.No. 12-2-38, G-2, NVR Colony, Golden Apartments, Danthuvari Street, Kakinada. ***...7th Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 7వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **డి.వి.కృష్ణారావు**
02-7-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S. 121/2017

Between :
Smt. Dhanekula Sailaja, W/o. Nagendra Babu, Yanamalakuduru, Penamaluru Mandal, Krishna District. ...Plaintiff
and
1) Satyadevara Basavayya, S/o. (Late) Sathiyya and 8 Others.
7) Sigatapu Varalakshmi, W/o. (Late) Lovaraju, D.No.2-246, Simhadri Nagar, Near Kakinada Public School, Valasapakala, Kakinada. ...7th Defendant

పై నెంబరు సూట్‌లో (లేటు) సిగటాపు లోవరాజు గారి భార్య అయిన మిమ్ములను వారసులుగ 7వ ప్రతివాదిగా చేర్చియున్నారు. మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 18-07-2025వ తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. సదరు దినమున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరయ్యి ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల ఏమీ లేవని భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.30-06-2025 సెల్: 9849170270

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 142/2024

Between:
M/s. Shriram Finance Limited, (Foremerly known as Shriram City Union Finance Limited), Rajahmundry01 Branch, rep. by its authorized Signatory and a special power of attorney holder Asst. General Manager, D.Rammohan ***...Plaintiff***
AND
Mamidi Vijay Kumar and Others ***...Defendants***

D-1: Mamidi Vijay Kumar, S/o. Satyanarayana, Hindu, aged 48 years, Business, residing at Door No. 30-12-6/4, Besta Veedhi, Golla Maridamma Gudi, Rajahmundry.

D-2: Mamidi Naga Durga Padmaja, W/o. Vijay Kumar, House wife, Hindu, residing at Door No. 30-12-6/4, Besta Veedhi, Golla Maridamma Gudi, Rajahmundry. ***...1, 2 Defendants***

పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 10-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.ఎస్.లక్ష్మీనారాయణ
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
02-7-2025 సెల్:9848033710

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
E.P. 36/2024 in O.S. 130/2012

Between :
Guthula Johnson, S/o. Veeraju, D.No.69-3-30, Kakinada. ...Decree Holder
and
Aripirala Venkata Ramana Sai Prasad & 4 Others ...Judgement Debtors

To,
JDr - 1 : Aripirala Venkata Ramana Sai Prasad, S/o. Subrahmanyam, D.No. 2-394, Bank Colony, Madhavapatnam Village, Kakinada Rural.

పై నెంబరు ఇపిలో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 22-07-2025వ తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. సదరు దినమున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ ప్లీడరు గారి ద్వారా కాని హాజరయ్యి ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల ఏమీ లేవని భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.30-06-2025 సెల్: 9849170270

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.P. No.6/2021 in O.S.No.191/2018

Between:
Kale Satya Veera Varalakshmi ...DHr/Plaintiff
and
Bolisetti Veera Venkata Narasimha Rao (died) and others ...JDrs/Defendants

To:
JDr2: Bolisetti Arunadevi, W/o. Late Veera Venkata Narasimha Rao, Hindu, Business, D.No.5-7-10, Near II Town Police Station, 2nd Road, Near Sky Furniture Shop, Suryaraopet, Nookalamma Temple Street, Kakinada
JDr3: Bolisetti Nagarjuna, S/o. Late Veera Venkata Narasimha Rao, Hindu, Business, D.No.5-7-10, Near II Town Police Station, 2nd Road, Near Sky Furniture Shop, Suryaraopet, Nookalamma Temple Street, Kakinada
JDr4: Bolisetti Sai Venkat, S/o. Late Veera Venkata Narasimha Rao, Hindu, Business, D.No.5-7-10, Near II Town Police Station, 2nd Road, Near Sky Furniture Shop, Suryaraopet, Nookalamma Temple Street, Kakinada

పై నెంబరు అమలు గ్రంథములో సదరు 2 to 4 JDrs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **14-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. No. 63/2024
O.S. No. 488/2015

Between:
నక్కా వెంకటేశ్వర్లు **-డిక్రీ హోల్డరు**
మరియు
మెతుషల సోలమన్‌జయరాజు, S/o. జ్యోతి రాజు, R/o. Nearest D.No. 29-28-07, కర్రా విజయలక్ష్మి బిల్డింగు, గ్రౌండు ఫ్లోరు, యరకల వీధి, లక్ష్మీవారపుపేట, రాజమహేంద్రవరం **-జడ్జిమెంటు డెటారు**

పై నెంబరు Execution గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంటు డెటారు తాలూకు ఈక్రింది ఉదహరించిన E.P. షెడ్యూలు దాఖలాస్తి శ్రీ కోర్టు వారు **దివి. 11-08-2025 సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥ల** నుండి ఇస్తిహారు షరతులకు లోబడి వేలం వేయబడును. కావున పాటలో పాల్గొనదలచినవారు సదరు కోర్టుకు హాజరు అయి పాటలో పాడుకోవలసినదిగా తెలియపర్చుడమైనది. పాటలో పాల్గొనుటకు వివరములు DHr అడ్వకేటు గార్ని కలిసి తెలుసుకోవలెను.

__షెడ్యూలు ఆస్తి వివరములు__

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబు రిజిస్ట్రారు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషను ఏరియా, రాజమహేంద్రవరం 14వ వార్డు, బెస్తా వీధి, బుడంపర్తి వారి సందు, టి.ఎస్. నెం. 1720, డో.నెం. 30-13-10, ఇప్పటి డో.నెం. 30-13-10/ఎ, టైల్డు హౌస్, స్థలం డాక్యుమెంటు నందు 2వ అయిటము దక్షిణం వైపు ఖాళీ ఇంటి స్థలం 40.08 చ॥గ॥ స్థలమునకు హద్దులు, కొలతలు.

తూర్పు: వీధి - 13'-0", **దక్షిణం:** టేకి మంగరాజు గారి ఆస్తి - 30', **పడమర:** దంగేటి బ్రాహ్మడు మరియు ఇతరుల ఆస్తి - 13', **ఉత్తరం:** బి.వి.నాగుకుమార్ గారి ఆస్తి - 25'-6".

ఈ హద్దుల మధ్యస్తమైన చ॥గ॥ 40-08 లు స్థలం, యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.

డిక్రీ హోల్డరు విలువ: రూ. 4,80,960=00
అమీనా విలువ: రూ. 10,00,000=00
మార్కెట్ విలువ: రూ. 13,22,640=00
JDr విలువ: ఇవ్వలేదు

దుండి ప్రభాకరరావు
DHr తరపు అడ్వకేటు
డో.నెం.2-278, Upstair
Near Panchayat Office
రాజమండ్రి Bommuru
ది.02-07-2025 Rajahmundry
Cell: 9014751151